www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 17, అక్టోబర్ 2024 పేజీలు: 04

## సాహస వీరుడు పండుగల సాయన్న



2లో..

# వనపర్తిపై మంత్రి జూపల్లి నజర్









- తన అనుచరుడికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ దక్కించుకోవడంలో పైచేయి..
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న గోవర్ధన్ సాగర్
- వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో అసంతృప్త సెగలు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి నియోజకవర్గంపై రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టు బిగిస్తున్నారా అంటే ఇటీవల జరుగుతున్న పరిణామాలతో రాజకీయ వర్గాలు నిజమే అంటున్నాయి. వనపర్తి జిల్లాలో వనపర్తి నియోజకవర్గం ప్రధాన కేంద్రంగా పట్టణంతో కలుపుకొని (8మండలాలు) కొల్లాపూర్ (3మండలాలు) దేవరకద్ర (2మండలాలు) మక్తల్ (2మండలాలు) కలిపి వనపర్తి జిల్లాను ఏర్పాటు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అధికారిక మిగతా 2లో..

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ ఈటల రాజేందర్



2లో..

# సీఎం కప్ టార్చ్ ర్యాలీ..

- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

మహబూబాద్, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-అక్టోబర్ 16:

గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత, యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదపడుతుంది. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గ్రామీణ మిగతా 2లో..



# వనపర్తిపై మంత్రి జూపల్లి నజర్

(మొదటిపేజీ తరువాయి..)

**కార్యక్రమాల్లో** రాజకీయంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి తదితర ఏ రాజకీయ పార్టీలకైనా వనపర్తి నియోజకవర్గ కేంద్రంగానే అధిక శాతం పదవులు దక్కాయి. కానీ ప్రస్తుతం వనపర్తి పై జూపల్లి కృష్ణారావు కన్నేయడంతో ఆయన కనుసన్నల్లోనే పార్టీ పదవులు, ప్రోటోకాల్, నామినేటెడ్ పదవులు దక్కుతాయనే ప్రచారం జోరందుకుంది. ఒకే పార్టీకి చెందిన ఎమ్మెల్యే, క్యాబినెట్ హోదాతో వనపర్తి నియోజకవర్గానికి రెండు పదవులు దక్కిన చరిత్ర లేదు. అలాంటిది ప్రస్తుతం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇరువురు నాయకులు ప్రతిపాదించిన నాయకులకు కాకుండా జూపల్లి విధేయుడికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దక్కడం పట్ల కాంగ్రెస్ లోనే కాకుండా రాజకీయ వర్గాల్లో, నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.




### పట్టుకు కారణం ఇదేనా..?

నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా రానున్న రోజుల్లో వనపర్తి నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో కొత్త నియోజకవర్గం ఏర్పడుతుందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే మంత్రి జూపల్లి కృష్ణారావు తన వారసుడికి రాజకీయంగా బలమైన పునాదులు వేసేందుకే వనపర్తి పై నజర్ పెట్టారని కొందరు చెబుతుండగా మరికొందరు మాత్రం ఎమ్మెల్యే మేఘ రెడ్డి జూపల్లి వర్గంలో ఉండడంతోనే పట్టుకు అవకాశం ఏర్పడుతోందని అంటుండగా ఇంకొందరు మాత్రం రాజకీయంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని అధికారికంగా దెబ్బతీసేందుకు చిన్నారెడ్డిని రాజకీయంగా అనగదొక్కేందుకు జూపల్లి కృష్ణారావు వనపర్తిపై పట్టుకు మొగ్గు చూపుతున్నారని ప్రచారం నడుస్తోంది. రెండు నెలల కిందట సెప్టెంబర్ 5న గురుపూజోత్సవంలో మంత్రి జూపల్లి కంటే తాను తక్కువ కాదని తనకు క్యాబినెట్ హోదా ఉందని తనను అవమానిస్తే సహించేది లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ఎదుటే అధికారులపై చిన్నారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినా మంత్రి జూపల్లి కృష్ణారావు మొక్కుబడిగా స్పందించడంతోనే తీవ్ర చర్చకు దారి తీసింది.

### నిరాశలో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు..

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వనపర్తి నియోజకవర్గానికి దక్కకపోవడం పట్ల పార్టీ కార్యకర్తలు, నాయకుల నుండి ఎదురవుతున్న అసంతృప్తి పట్ల చిన్నారెడ్డి, మేఘారెడ్డిలు కూడా తీవ్ర అసంతృప్తిని లోపల వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కార్యకర్తలు, నాయకులే కాకుండా ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు కూడా గ్రంథాలయ చైర్మన్ పదవిపై పెదవి విరుస్తుండడంతో దిద్దుబాటు చర్యలకు అవకాశం లేకపోవడంతో సదరు నేతలు చిరునవ్వుతో మిన్న కుండిపోతున్నారు. మరికొందరు పానగల్ మండలం కూడా వనపర్తి జిల్లాలోనే ఉందని వాదిస్తుండడంతో ఒకంత వనపర్తిలో కాక రేపుతోంది. ఈ నేపథ్యంలో నేడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానుండడంతో అసంతృప్త సెగలు ఎగిసిపడే అవకాశం ఉంది. వనపర్తి లో క్యాబినెట్ హోదా ఉన్న చిన్నారెడ్డి కాకుండా ప్రతి కార్యక్రమంలోనూ జూపల్లి కృష్ణారావే ముందుండి నడిపిస్తున్నట్లుగా వ్యవహారం కనబడడంతో నేటి ప్రమాణ స్వీకారోత్సవంలో ఏం జరుగుతుందోనని అంతటా ఆసక్తి నెలకొంది.







# సీఎం కప్ టార్చ్ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి..)

క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.







# సాహస వీరుడు పండుగల సాయన్న

- ప్రభుత్వ పథకాల అమలులో షాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- పండుగొల్ల సాయన్న విగ్రహా విష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఆనాటి సాహస వీరుడు పండుగొల్ల సాయన్న అని ఎమ్మెల్యే మెగా రెడ్డి కొనియాడారు. ఖిల్లా గణపురం మండలం షాపూర్‌లో ఏర్పాటు చేసిన పండుగొల్ల సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సాయిన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా షాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. షాపూర్ గ్రామంలో ముదిరాజ్ బిడ్డలు ఐక్యంగా ఏర్పడి పండుగొల్ల సాయన్న విగ్రహావిష్కరణకు నడుము బిగించారని తెలిపారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.

# కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ ఈటల రాజేందర్

- కంటోన్మెంట్‌లో పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామకాలు కల్పించాలని విజ్ఞప్తి
- కరోనా సమయంలో పనిచేస్తూ చనిపోయిన దాదాపు 100మందికి పైగా పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలి: ఎంపీ ఈటెల

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-అక్టోబర్ 16:

కరోనా సమయంలో పనిచేస్తూ మృతి చెందిన పారిశుధ్య కార్మికులను ప్రత్యేక కేసుగా పరిగణించి, కారుణ్య నియామకాలు చేయాలని, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కోరిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్. ఢిల్లీలోని మంత్రిని కలిసిన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కారుణ్య నియామకాలు ఐదు శాతం మించకూడదన్న నిబంధనను సడలించి, ఈ కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించరని ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు.



# 19న సద్భావన అవార్డు కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

## బండి రమేష్ కు ఆహ్వానం కాంగ్రెస్ పార్టీ నేతలు

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 16:**
ఈ నెల 19న జరగనున్న సద్భావన అవార్డు కార్యక్రమానికి హాజరుకావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపిశెట్టి రాఘవేంద్ర బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ను బుధవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సద్భావన కార్యక్రమంలో మాజీ మంత్రి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డికి అవార్డు బహుకరించనున్నారని, గోపిశెట్టి రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అరుణ్, అయాజ్, అశోక్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రావడం లేదని కన్నీటి పర్యంతమైన మాజీ సర్పంచ్

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 16**



మండల పరిధిలోని గుడిబండ తండా కు చెందిన మాజీ సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ అభివృద్ధి పనుల బిల్లులు రావడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదేళ్లుగా సర్పంచ్ గా కొనసాగానని నూతన పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఇచ్చిన హామీ మేరకుప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన కాకపోయినా 24 లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ప్రగతి ప్రస్థానం కొనసాగించాలని పలు అభివృద్ధి పనులను పూర్తి చేశానని వారు తెలిపారు. పదవి కాలం ముగిసి ఏడాదికాలంగా బిల్లుల కొరకు ఎదురుచూస్తున్న నిరాశే మిగిలిందని గత, ప్రస్తుత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన బిల్లులు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పనులకు సంబంధించిన ఎంబీలు పూర్తయిన, బిల్లులు విడుదల కాకపోవడంతో పేద కుటుంబానికి చెందిన నేను అప్పుల బాధను తట్టుకోలేక పెరుగుతున్నమిత్తిని తలుచుకొని ఏమి చేయాలో పాలు పోని స్థితిలో ఉన్నానని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి పనుల బిల్లులు విడుదల చేసి నన్ను ఆదుకోవాలని వారు కోరారు..

# ఈ.ఎన్.టి అధునాతన పురోగతులపై కాన్ఫరెన్స్

## షామీర్ పెట్ లోని అలంకృత రిసార్ట్ లో ఈనెల 18 నుండి 20 వరకు

## దక్షిణది రాష్ట్రాల నుంచి వేయి మంది ప్రముఖులు హాజరవ్వనున్నారు

## 19వ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ హైదరాబాద్ లో

## ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ డి.ఎస్ దీనోదయాల్




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 16:**
ఈ.ఎన్.టిలో అదునాతన పురోగతులపై సౌత్ జోన్ ఈ.ఎన్.టి సర్జన్స్ కాన్ఫరెన్స్ ను ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు శామీర్ పేట సమీపంలోని అలంకృత రిసార్ట్స్ లో జరుగుతుందని, అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ డి.ఎస్ దీనదయాల్ తెలిపారు. మంగళవారం ఈస్ట్ మారేడ్ పల్లిలోని షెనాయ్ నర్సింగ్ హోమ్ లో డాక్టర్లు ద్వారకానాథ్ రెడ్డి, వెంకట్రారం రెడ్డిల తో కలిసి, ఆర్గనైజింగ్ చైర్మన్ డి.ఎస్ దీనదయాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చెవి, ముక్కు, గొంతు ,కళ్ళ డాక్టర్లతో పాటు విదేశాలకు చెందిన వైద్యనిపుణులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ యొక్క కాన్ఫరెన్స్ దక్షిణాది రాష్ట్రాల నుండి వెయిమంది ప్రముఖ డాక్టర్లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య నిపుణులు చేస్తున్న ఆధునాతన వైద్య విధానాలను వెల్లడిస్తారని చెప్పారు. దీంతో వైద్య విధానంలో వస్తున్న మార్పులు వాటిపై సంబంధించిన అధునాతన పరికరాల వైద్య విధానము వాటి వినియోగము తదితర అంశాలపై కాన్ఫరెన్స్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేదిక ప్రతి ఏడాది ఒక్కొక్కసారి ఒక్కో రాష్ట్రంలో నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సారి వైద్య రంగానికి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం వేదికకు ఈ అవకాశం లభించడం అరుదైన విషయమని వారు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్ వల్ల చెవి ముక్కు గొంతు కళ్ళు తదితర విశాలపై ప్రపంచంలో వస్తున్న వైద్య విధానాలపై అవగాహన కలిగే వీలుందని అన్నారు. ఇది జూనియర్ డాక్టర్లకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వెల్లడించారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి పత్రం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) అక్టోబర్ : 16**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గొల్లగూడెం సదాశివపేట బైపాస్ జంక్షన్ వద్ద ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లెటర్ ప్యాడ్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ శివరాజ్ పాటిల్ ,సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,సదాశివపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ బుధవారం అందజేశారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సదాశివపేట పురపాలక సంఘం గౌరవ కౌన్సిల్ వారి ముందు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు... అట్టి స్థలాన్ని సదాశివపేట మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పరిశీలించారు...



# బండి రమేష్‌ను కలిసిన సిఐ నరసింహారాజు

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహ రాజుకు శుభాకాంక్షలు: బండి రమేష్

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 16:**
శాంతి భద్రతల విషయంలో ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా విధులు నిర్వహించాలని, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ అన్నారు. బాలానగర్ సిఐ గా నూతనంగా నియమితులైన నరసింహ రాజు, బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్, సీఐ నరసింహ రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కొప్పిశెట్టి రఘు, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అజాచ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అందని వారు ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మహాలక్ష్మి, గృహజ్యోతి కొరకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందని లబ్ధిదారులు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొరకు గృహాజ్యోతి పథకాలకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంకా మంజూరు కానివారు, లబ్ధి పొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలక్టర్ సూచించారు. మహాలక్ష్మి కొరకు గ్యాస్ పాస్ పుస్తకం, గృహాజ్యోతీ కొరకు విద్యుత్ బిల్లు తీసుకువెళ్ళి ప్రజాపాలన కేంద్రంలో సంప్రది ంచాలని సూచించారు. అన్ని మండల అభివృద్ధి కార్యాలయాల్లో, అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో, కలక్టరేట్ లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందని తెలియజేశారు . ఇందుకు సంబంధించిన మార్గనిర్దేశాలను కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు ఇచ్చారు. అర్హత కలి గిన ప్రతి ఒక్కరికీ మహాలక్ష్మి, గృహాజ్యోతీ పథకం వర్తింపజేయాలని అధికారులను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి.టి లు పాల్గొన్నారు.

# తీన్మార్ తల్వార్ టీవీ యూట్యూబ్ ఛానల్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలి



## కొమ్ము దేవేందర్ తొర్రూరు పట్టణ మున్నూరు కాపుల అధ్యక్షులు

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 16

తీన్మార్ తల్వార్ టీవీ అనే పేరుతో ఉన్న యూట్యూబ్ ఛానల్ లో మున్నూరు కాపుల అస్తిత్వంపై కొప్పుల రాములు తాత వేషంలో ఉండి పరుష పదజాలంతో, మున్నూరు కాపుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన నిర్వాహకులపై సుమోటోగా కేసును నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తొర్రూర్ పట్టణ మున్నూరు కాపుల అధ్యక్షులు కొమ్ము దేవేందర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం ఎస్సై జి ఉపేందర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు వలసవాదులని , మోసగాళ్లని దూషిస్తూ యూట్యూబ్లో అప్లోడ్ చేసిన వీడియో ద్వారా మాట్లాడిన నిర్వాహకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆ దరఖాస్తులోని అంశాలను మహానగరంలో న్యూస్ ప్రతినిధికి వివరించారు. అంతేకాకుండా మున్నూరు కాపుల ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. జనాభా దామాష పద్ధతిలో తమ రిజర్వేషన్లను సాధించే దిశలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసే వారికి మేమంతా ఏకమై తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందని వారు అన్నారు. బిసిలపై ఎన్ని కుట్రలు చేసినా రాబోయే బిసి రాజ్యాన్ని ఎవరూ ఆపలేరని తెలిపారు. ఇట్టి సంఘటన వెనుక ఎవరున్నా వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిని కఠినంగా శిక్షించకుంటే బిసిలంతా ఏకమై ఒకే గొంతుకై నినాదిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు. భాస్కర్ శ్రీకాంత్. జలకం శివకుమార్ . సునీల్. శేఖర్. గోపి. సంతోష్. సంపత్ తదితరులు



# గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ

పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 16

మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ శాఖ ఏఈ పి.వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.బుధవారం పట్టణంలోని మంచినీటి సహాయకులకు నీటి సరఫరా పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నీటి సరఫరా చేసేందుకు గ్రామానికి ఒకరు చొప్పున ఎంపిక చేసి చేతిపంపుల నిర్వాణ,నల్లాల లీకేజీలు, బోర్లు,బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామాలలో నాణ్యమైన నీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ యాకుబ్ పాషా,ల్యాబ్ టెక్నీషియన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఎంపిక చేయాలి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) అక్టోబర్ : 16



సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీడీవో గారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గవర్నమెంట్ జీవో ప్రకారమే గ్రామ ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా అన్ని వర్గాలను కలుపుకొని లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా అందరినీ కలుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు సుధాకర్ దశరథ్ అశోక్ నరేష్ గౌడ్ రాములు పాండు నాయక్ విట్టల్ రెడ్డి సురేరెడ్డి చోటుమియా తదితర నాయకులు పాల్గొన్నారు.